50th Year of Publication స్వర్ణోత్సవ సంవత్సరం

Regd. No H. NL 18 విడిప్రతి 50 పైసలు శుక్రవారం 26-9-1980

రామా స్టీల్స్
(హోల్‌సేల్ ఇనుప వ్యాపారులు)
ట్రంకురోడ్డు - సిమ్లా హోటల్ వద్ద
నెల్లూరు-3 ఫోన్ : 2017
రెసి : 2027
అన్నిరకముల ఇనుపసామానులు,
విక్రయించబడును.
మరియు మా అనుబంధ సంస్థ
సౌత్ ఈస్ట్ కోల్ కంపెనీ ద్వారా
రాక్షసి బొగ్గు (కోల్) కొరకు
మమ్ములను సంప్రదించండి

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 51 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 39

విమల్ మిల్లువారి
ఏకైక
ఆథరైజ్డ్ షో రూమ్
VIMAL
విమల్
సిల్క్ హౌస్
కాపువీధి - నెల్లూరు

# ఈసారి ముహూర్తం అక్టోబర్ మొదటివారం!

## * ఇక అంజయ్య ప్రసక్తి లేదు!
## * తానే కొనసాగగలనని చెన్నారెడ్డి విశ్వాసం!
## * మర్రి రాజారాం పేరు కూడా వినవస్తోంది!
## * అటుతిప్పి యిటుతిప్పి కడకు పి.వి.యే వస్తాడా?

రాష్ట్రంలో రాజకీయ అనిశ్చిత స్థితి ఇంత దీర్ఘకాలం కొనసాగడం చరిత్రలో ఎన్నడూ ఎరగము. పరిష్కారానికి అడ్డంకి ఏమిటో ఎవ్వరికీ అంతుపట్టడం లేదు. వ్యక్తులా, పరిస్థితులా, సమస్యలా ....అడ్డుపడుతున్న వేమిటో అర్థంకావడం లేదు. ఇటువంటి సమస్యల పరిష్కారంలో వ్యక్తుల పరాకుబడికి ఎప్పుడూ ఆమె లొంగలేదు; ముఖ్యమంత్రులుగా బ్రహ్మానందరెడ్డి, పి.వి. నరసింహారావు గారలను తృటిలో పదభ్రష్టులను చేయగలిగిన ఇందిరాగాంధీ ఈనాడు వ్యక్తుల జోక్యంతో నాయకత్వ సమస్యను పరిష్కరించలేక పోతున్నదనుకోవడమూ, పరిస్థితుల అననుకూలతకూడా ఏమీలేదు; రాష్ట్రంలో ఇరువర్గాల హడావిడి అణగిపోయింది; ఢిల్లీకిపోయి హాస్త్రిదుల తేవడమూ తగ్గిపోయింది; పరిష్కారానికి ఎటువంటి వాతావరణం అవసరమని అధిష్టానవర్గం కోరుకుంటున్నట్లు చెప్పబడుతుండినదో, అటువంటి వాతావరణమే నెలకొన్నది. ఆంధ్రసమస్యకు అడ్డువచ్చే ఇతర సమస్యలుకూడా ఏమీలేవు. ఆంధ్రలో నాయకత్వంమార్పు ఇతరరాష్ట్రాలకు వర్తించదన్నారు. ఆయా రాష్ట్రాలలోవుండిన కలతలన్నీ సద్దుకొనిపోయాయి. ఆమె ఆలోచనను అన్యథా లగ్నంచేసే కొత్త జాతీయ అంతర్జాతీయ సమస్యలు సైతం ఏమీలేవు. ఏ అడ్డంకి లేకున్నా ఆంధ్రసమస్యను ఆమె ఎందుకు వాయిదావేస్తున్నది? ఆమె పూర్వపు ఇందిరాగాంధీ కాదనే సమాధాన మొక్కటే కనబడుతున్నది. అధైర్యం, అసాహసం, అదృఢత్వం ఇప్పుడామెలో లేవు. నాయకత్వ సమస్యను ఇంతకాలం నానవేయడం, అందరికంటె, ఆమె ప్రతిష్ఠనే దెబ్బతీసింది. సామాన్య ప్రజలనోట కూడా అదే మాట!



అంజయ్య అభ్యర్థిత్వం అకస్మాత్తుగా వెనుకబడిపోవడానికి అంతరంగిక ప్రతిపటనలు ఏమివుందియోయేమోకాని, పైకి వినబడుతున్న కారణంమాత్రం ఆయన తెలుగురాని తెలుగువాడుకావడమేనంటారు. అంజయ్య అభ్యర్థిత్వం అనగానే ఆయన తెలుగు మాట్లాడలేరు, వ్రాయలేరు, తెలుగులో సంతకంకూడా చేయలేడనే గగ్గోలు లేచిందట ఢిల్లీలో. రెవిన్యూమంత్రి జనార్ధనరెడ్డికూడా ఈ విషయంలో కాస్త గందరగోళం చేశాడనే అంటారు. ఇందిరాగాంధీ అంజయ్య తెలుగు పరిజ్ఞానాన్ని గూర్చి రహస్యంగానేనేమో, పరీక్ష చేసిందని, ఆయన ఉర్దూలో ఇంగ్లీషులో తప్ప తెలుగులో సంతకంకూడా చేయలేకపోయా

— కొరకు 7 వ పేజీలో

ఫోన్: 884

5% డిస్కౌంట్

1-9-80 నుండి
30-9-80 వరకు

మరియు 1000 రూ. వంతున 3 ప్రైజులు

డ్రా 1-10-1980

GWALIOR Show Room


ట్రంకురోడ్డు - నెల్లూరు.

ఇతర మిల్లుల సూటింగులు, షర్టింగులు కలవు.


# ధర్మశాల నిర్మించుటకై భక్తులకు తెలియజేయుట

## శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి దేవస్థానము


జన్నవాడ - కోవూరు తాలూకా - నెల్లూరు జిల్లా



ELEVATION



CROSS SECTION ON A.B.




PLAN

PLAN OF
RECONSTRUCTION OF MENAKURI VARI CHOULTARY
OF
SR MALLIKARJUNA SWAMI KAMAKSHI TAI
DEVASTHANAM, ZONNAWADA, NELLORE DIST. AP.

ఆర్యా!

పై ఆలయమునకు పడమటి వైపునవున్న మేనకూరువారు శ్రీ అమ్మవారికి సమర్పించిన సత్రపు జాగాలో బీద సేవార్థుల ఉపయోగార్థము, ఉచిత వసతి గదులు నిర్మించుటకుగాను దాతల దగ్గరనుండి విరాళములు కోరడమైనది. గది ఒకటికి రూ. 14000/-లు ఖర్చు అగును. ఈ మొత్తములో సగము అనగా రూ. 7000/- లు విరాళమిచ్చినచో మిగత మొత్తమును దేవస్థానము భరించి విరాళములు ఇచ్చిన దాతల పేర్లు వారి గదులకు పెట్టబడును. భక్తులు త్వరపడి విరాళము లొసంగి అమ్మవారి కృపాకటాక్షములకు పాత్రులు కాగోరడమైనది. విరాళములు దేవస్థానము కార్యనిర్వహణాధికారికి ఇచ్చి రశీదు పొందగోరుచున్నాము.

ధర్మకర్తలమండలి,
శ్రీ మల్లికార్జునస్వామి కామాక్షితాయి దేవస్థానం.

జన్నవాడ

